



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 06 జులై 2025 పేజీలు 06

### అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల

## బాధ్యతగా వ్యవహరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,జులై 05,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన



సముదాయంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కార్యాలయాల రిజిస్టర్లు,రికార్డులు,అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పనిచేస్తాయని, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.అధికారులు, ఉద్యోగులు, ఇబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు

## వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో చేపట్టిన మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఈ ఈ అజ్మీర కృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని, ఈప్రత్యేక 5 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులతో చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అక్టోబర్ నెల చివరివారం లోగా పనులు పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించాలని



సదరు కుత్తేదారును ఆదేశించారు. పనులలో నాణ్యత ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు ఈ రోజు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో జనకాపూర్ లో గల ఆర్. ఆర్. కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలని, బేస్‌మెంట్ వరకు పూర్తి చేసుకున్న ఇండ్లకు సంబంధించి వివరాలు పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా ప్రతి సోమవారం ఇందిరమ్మ లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. లెంటల్ లెవెల్,స్లాబ్ లెవెల్, స్లాబ్ పూర్తయిన వారికి విడతల వారీగా నగదు జమ చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇంజనీరింగ్ అధికారులు ప్రతి లబ్ధిదారుడికి అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ బాధ్యతగా

## మొక్కలు నాటాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,జులై05,సూర్య మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదని మొక్కలు నాటి పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు




శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ పార్కులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యతగా మొక్కలు నాటడమే కాదు, వాటిని రక్షించడంలో కూడా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా నీరు పోయాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం భాగ్యనగర్, శాంతినగర్ ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపయోగించని పార్కులను అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఈ.వి.ఎం.ల భద్రత దిశగా

## పటిష్టమైన బందోబస్తు చర్యలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల బ్యూరో,జులై05,సూర్య మేజర్ న్యూస్** జిల్లాలోని నస్పూర్ లో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఈ.వి.ఎం. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యల ను ఎన్నికల



విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

### ప్రభుత్వ నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు తయారు

## చేస్తున్న మూఠ గుట్టురట్టు

**- అధికారుల సంతకాల సైతం స్టాంపులతో నకిలీవి తయారీ - పోలీస్,రెవెన్యూ,మున్సిపాలిటీ,రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ కౌన్సిల్‌లకు సంబంధించిన నకిలీ పత్రాలు, స్టాంపులు స్వాధీనం - ఒక కంప్యూటర్, స్కానర్, హార్డ్ డిస్క్ లు కుంభకోణానికి వినియోగించిన పరికరాలు స్వాధీనం**

**ఆదిలాబాద్ జులై 5,సూర్య మేజర్ న్యూస్** ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ పలు శాఖలకు సంబంధించిన నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు తయారు చేసే తండ్రీకొడుకుల లద్వే రాహుల్ కుమార్, బద్రీనాథ్ లపై జిల్లా పోలీస్ యంత్రాంగం పక్క సమాచారంతో దాడి చేసి ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఏ-1 లద్వే రాహుల్ కుమార్ గత కొన్ని నెలలుగా ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ శాఖలకు సంబంధించినటువంటి పత్రాలను స్టాంపులను నకిలీ విసృష్టించి ప్రజలను మోసం చేస్తున్న సందర్భంలో పక్కా సమాచారంతో గత రాత్రి ఇంటి పై దాడి చేసి పలు పత్రాలను, స్టాంపులను స్వాధీనం




చేసుకోవడం జరిగిందని తెలిపారు.వీరి వద్ద నుండి నకిలీ స్టాంపులు, స్టాంపులకు తయారుచేసే రసాయనాలు, ఎక్స్రే పేపర్లు, స్టాంపుల పరికరాలు, కంప్యూటర్, హార్డ్ డిస్క్ లు, వివిధ జిల్లాల్లో వివిధ శాఖలకు సంబంధించినటువంటి తయారు చేసిన నకిలీ స్టాంపులు, అధికారుల సంతకాలతో కూడిన నకిలీ స్టాంపులు,నకిలీ పత్రాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ పత్రాలను సృష్టించి నిజమైన భూ యజమానులకు మరియు నకిలీ యజమానులకు మధ్య గొడవలు వచ్చేవిధంగాపత్రాలనుసృష్టించడంజరిగిందనితెలిపారు. (మిగితా.2లో )

# చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ ,జులై 5,సూర్య మేజర్ న్యూస్**
సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతిరోజు వ్యాయామం నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన పరేడ్ నందు జిల్లా ఎస్పీ ఐపీఎస్ పాల్గొని సిబ్బంది సూచనలు చేశారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతిరోజు వ్యాయామం చేయాలని ప్రతి వారం శనివారం నిర్వహించే పరేడ్ నందు పాల్గొని పోలీసు నిర్వహించే కవాతునందు పరిపూర్ణత చెందాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని విధుల నందు ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించవద్దని సూచించారు. ముఖ్యంగా సిబ్బంది ఇతరులకు షూరిటీ (లోన్ నందు హామీ) ఇచ్చే సమయంలో సరైన వారికి ఇవ్వాలని లేని పక్షంలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. చట్టం ప్రతి ఒక్కరికి సమానమని అందరికీ ఒకేలా వ్యవహరిస్తుందని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కానీ పాల్గొన్నట్లయితే వారికి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. విధులను నిర్వర్తిస్తున్న క్రమంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శనివారం పరేడ్ నందు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలలో మరియు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పరేడ్ నందు పోలీసులకు సంబంధించినటువంటి లాఠీ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లాంటివి సిబ్బందికి శిక్షణను అందజేస్తారు. 50 సంవత్సరముల పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమణ దారులపై కొరడా

## - 9 మంది పై కేసు నమోదు ఐదుగురి అరెస్ట్, రిమాండ్

## - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

**మావల జులై 5,సూర్య మేజర్ న్యూస్**
ఖానాపూర్ ప్రాంతంలో జరుగుతున్న భూ కబ్జా, ఫోర్జరీ మరియు బెదిరింపుల రాకెట్‌ను మావాలా పోలీసులు ఛేదించారు. భూమి పత్రాలను ఫోర్జరీ చేసి, ప్లాట్లను అక్రమంగా ఆక్రమించి, డబ్బు డిమాండ్ చేస్తూ నిజమైన ఆస్తి యజమానులను బెదిరిస్తున్న ఐదుగురు



నిందితులను అరెస్టు చేశారు. 2009లో జనకొండ పోసాని కొనుగోలు చేసిన ప్లాట్లను నిందితులు తప్పుడు పత్రాలతో ఆక్రమించారు. మున్సిపల్ అధికారులను మోసం చేసి ఇంటి నంబర్లను పొందారు. జులై 17, 2023న ఫిర్యాది నుండి రూ.1,00,000 వసూలు చేసి, తప్పుడు ప్రభుత్వ భూమి పత్రాలను అప్పగించారు. ఈ ముఠా ఖాళీ ప్లాట్లను గుర్తించి, నకిలీ పత్రాలు సృష్టించి సులభంగా డబ్బు సంపాదించడం అలవాటు చేసుకున్నారని విచారణలో తేలింది. పోలీసులు దర్యాప్తు చేసి, తప్పుడు ఇంటి నంబర్లు, ప్రభుత్వ భూమికి సంబంధించిన నకిలీ పత్రాలను ధృవీకరించారు. జులై 4, 2025న ఐదుగురు నిందితులను (షైక్ రావు ఆనంద్, సద్దాం, షేక్ షాదుల్లా, బోడకుంట్ల రాజు, షేక్ అజీముద్దీన్) అరెస్టు చేశారు. వీరంతా నేరాన్ని అంగీకరించారు. అరెస్టు అయిన నిందితులను 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నలుగురు నిందితులు (సంతోష్ ఎంపీటీసీ, మనోహర్, షాబానా బేగం, హీనా అంజుమ్) పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇటువంటి మోసపూరిత కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్లాట్ హౌస్ నెంబర్ కు సహకరించిన మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుదర్శన్ రెవెన్యూ ఆఫీసర్ జాదవ్ కృష్ణ లపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మావల ఎస్ హెచ్ ఓ సీఐ స్వామి, ఎస్సై ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తీయించిన రిటైర్డ్ ఎక్సయిజ్ ఎస్సై లక్ష్మణ్

**కడెం,జులై 5, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండల కేంద్రంలోని ఆరవ వార్డు కాలనీలో గల మురికి కాలువలో చెత్త పేరుకుపోయింది. దీంతో వర్షం కురిసినప్పుడల్లా నీరంతా రోడ్డుపైకి,కాలనీవాసుల ఇళ్లలోకి రావడంతో విషయం తెలుసుకున్న రిటైర్డ్ ఎక్సైజ్ ఎస్సై సిహెచ్ లక్ష్మణ్ తన సొంత ఖర్చులతో జెసిబి ద్వారా డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. దీంతో కాలనీవాసులు లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## హెర్బల్ లైఫ్ ద్వారా ఆరోగ్యం, ఆదాయం, గౌరవం

**బెల్లంపల్లి, జులై 05, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాలాజీ ఏసి ఫంక్షన్ హాల్ లో పట్టణంలోని ప్రముఖ వెల్నెస్ సెంటర్ ఎల్ కే న్యూట్రిషన్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వ్యాఖ్యాతగా రాజమండ్రి నుండి పోసిన్ సోనియా దంపతులు హాజరయ్యారు, హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ద్వారా ప్రజలకు అధిక బరువు వల్ల కలిగే నష్టాలను వివరించారు. అలాగే హెర్బల్ లైఫ్ ద్వారా ఆదాయ మార్గాలు కూడా ఉన్నాయని, అందరు హెర్బల్ లైఫ్ ప్రొడక్ట్ వాడి తద్వారా వాటి ఫలితాలను పొందాలని వివరించారు. స్థానిక ఎల్ కె




న్యూట్రిషన్ నిర్వాహకురాలు కవిత లక్ష్మణ్ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ కే న్యూట్రిషన్లో హెర్బల్ లైఫ్ ప్రొడక్ట్స్ వాడి తాము ఎంతో ఫలితం పొందామని పాల్గొన్న సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఎల్ కే న్యూట్రీషియన్ వినియోగదారులు పాల్గొన్నారు.

## పీఎం జుగా పథకంపై కళాజాత ప్రదర్శన

**తిర్యాని సూర్య మేజర్ న్యూస్:** తిర్యాణి మండలంలో పీఎంజుగా, పీఎం జన్మన్ పథకల పై కళాజాత ప్రదర్శనను శనివారం డిటిడిఓ రమదేవి ఆధ్వర్యంలో మండలంలోని దంతాన్ పల్లి, సుంగాపూర్, లక్ష్మీపూర్, గ్రామాలలో కళాకారులచే ప్రదర్శనను చేపట్టి ప్రజలకు పీఎంజుగా పీఎం జన్మన్ పథకాలపై అవగాహన కల్పించారు దంతాన్ పల్లి గ్రామంలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన గంగారం గుస్సాడి బృందంతో అక్కడి ఉన్న ప్రజలకు ఈ పథకాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా డి టిడిఓ రమాదేవి మాట్లాడుతూ.గిరిజనులకు వరంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు.ఈ పథకాల ముఖ్య ఉద్దేశం గిరిజనులు అన్ని హక్కులు కలిగి ఉండే విధంగా చేయనున్నాయని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధిలో ఈ పథకాలు ఎంతో మెయిల్ చేస్తాయని తెలిపారు. గిరిజనులు అందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేముల మల్లేష్, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, ఏపీఎం, వెటర్నరీ డాక్టర్ సాగర్,పీఎంజుగా మండల కోఆర్డినేటర్ ఎస్ఆర్పి వెద్మ యశ్వంత్ రావు, కళాకారులు మోహన్ నాయక్, గంగారం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు తయారు చేస్తున్న మూఠ గుట్టురట్టు

### - అధికారుల సంతకాల సైతం స్టాంపులతో నకిలీవి తయారీ- పోలీస్,రెవెన్యూ,మున్సిపాలిటీ,రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ కౌన్సిల్‌లకు సంబంధించిన నకిలీ పత్రాలు, స్టాంపులు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి...
నకిలీ పత్రాలు ద్వారా ప్రభుత్వ స్కీములలో లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి అదే విధంగా ప్రభుత్వ స్థలాలను నకిలీ పత్రాలను సృష్టించి కబ్జా చేసిన వారి వివరాలను పట్టుకోవడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్యుమెంట్ రైటర్ ముసుగులో ఫేక్ పత్రాలను తీసుకున్న వీరిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. దర్యాప్తులో పూర్తి వివరాలను విశ్లేషించి కుంభకోణంలో ఇతర వ్యక్తుల పాత్ర పై విశ్లేషణ జరుగుతుందని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేసి ఫేక్ పత్రాలను ద్వారా లబ్ధి పొందిన వారిపై తగు చర్యలను తీసుకోబడతాయని తెలిపారు. ఈ కుంభకోణం బట్టబయలు లో కీలక పాత్ర పోషించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మరియు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి- ఏఐఎస్ఎఫ్

**మంచిర్యాల టౌన్,జులై 5,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ మాట్లాడుతూ జిల్లాలో నారాయణ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని అన్నారు.



నారాయణ విద్యా సంస్థలు పుస్తకాలు అమ్ముతున్నారని డీఈఓ,ఎంఈఓకి సమాచారం ఇచ్చినా స్పందించడం లేదన్నారు.నారాయణ విద్యా సంస్థలో ఎట్లాంటి ప్రభుత్వాల అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు బుక్కులు,పెన్నులు, షూ,టై బెల్టు వంటి అక్రమంగా అమ్ముతూ, లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారన్నారు. జీవో 1,10,92,42 లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి,పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ పెట్టకుండా నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నారని అన్నారు.జిల్లాలో నారాయణ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతున్నాయని అన్నారు.ఇది విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోందని అన్నారు.విద్యార్థులు,తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతోందని అన్నారు.వెంటనే అధికారులు మొద్దు నిద్ర వదిలి,విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ జిల్లా నాయకులు ప్రణయ్ నవీన్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం మండలం నుంచి బాసర ట్రిపుల్ ఐటీ కి 12 మంది విద్యార్థులు ఎంపిక

**జన్నారం, జులై 05, సూర్య మేజర్ న్యూస్ :** ఈనెల 4న ప్రకటించిన ట్రిపుల్ ఐటి సెలక్షన్లో జన్నారం మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ విజయ్ కుమార్ శనివారం తెలిపారు. ఎంపికైన వారిలో కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారని అందులో రాథోడ్ యోగేశ్వర్, వేల్పుల నరేందర్, కొత్త అనిల్, మూగల హారిక, కామెర హారిక, పెరుగు అక్షర ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా చింతగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కాగా అందులో జాదవ్ గంగాభవాని, లకావత్ దీపిక, అదేవిధంగా ఇందన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి మోటూరి సంజన, జన్నారం బాలికల ఉన్నత పాఠశాల నుంచి జె.శ్రీనిధి, కలమడుగు ఉన్నత పాఠశాల నుంచి షేక్ అశ్వక్, హనుమండ్ల సాయి శ్రీకర్ లు ఉన్నారని విజయ్ కుమార్ తెలిపారు. జన్నారం మండలం నుంచి ఏకంగా వివిధ పాఠశాలల నుంచి 12 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల అధికారులు మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## సిలిండర్ సబ్సిడీకి ఎగనామం - లబ్ధిదారుల జేబులకు చిల్లు

**గత కొన్ని నెలలుగా లబ్ధిదారులకు అందని సబ్సిడీ డబ్బులు 500 రూపాయలకే సిలిండర్ ను అందిస్తామని గద్దెనెక్కిన ప్రభుత్వం అమలు చేసిన కొన్ని నెలలకే చేతులెత్తేసిన వైనం**




**సారంగాపూర్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ఎక్కడ సమావేశం నిర్వహించిన మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే సిలిండర్ ను అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం లబ్ధిదారులకు సిలిండర్ 500రూపాయలకే అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించి అమలు చేసిన మహాలక్ష్మి పథకం కొన్ని నెలలు మాత్రమే అందించి చేతులు దులుపుకున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 500కే సిలిండర్ను అందిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలంతా ఆశతో కాంగ్రెస్ కాంగ్రెస్ కు అండగా నిలిచారు.సిలిండర్ ధరతో సంబంధం లేకుండా 500 అందిస్తామని, ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం మంగళం పాడారు.లబ్ధిదారులు ప్రస్తుతం సిలిండర్ ను 930 రూపాయల కు కొనుగోలు చేస్తుండగా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ మాత్రమే అందుతుంది.రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీని బ్యాంకులలో వేస్తామని చెప్పినప్పటికీ, లబ్ధిదారుల ఖాతాలలో మాత్రం వేయడం లేదు. తమ ఖాతాలలో ఏదైనా సమస్య ఉందేమోనని లబ్ధిదారులు ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అన్ని కేవైసి పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీ మాత్రం బ్యాంకు ఖాతాల లోకి రాకపోవడంతో ఉసురుమాంటున్నారు. సబ్సిడీ డబ్బులు ఎందుకు రావడం లేదని ఆరా తీస్తున్న లబ్ధిదారులకు ఎక్కడ సరైన సమాధానం దొరికే పరిస్థితి లేదు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను అడిగితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి డబ్బులు వస్తాయని, సబ్సిడీ విషయంలో మేము ఏమి చేయలేము అని చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ను అందించాలని మహిళలు కోరుతున్నారు.

## బిఎంఎస్ జూలై 9 సమ్మెలో పాల్గొనదు

**శ్రీరాంపూర్, జూలై 05, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ కార్యాలయం నందు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూలై 9న కొన్ని కార్మిక సంఘాలు రాజకీయ ఉద్దేశాలతో పిలిచిన దేశవ్యాప్త సమ్మెలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) పాల్గొనదని స్పష్టం చేశారు. దేశంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త కార్మిక కోడ్‌లుగా రూపుదిద్దిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వాటిలో వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రత కోడ్ 2020 లను బిఎంఎస్ స్వాగతించిందని పేర్కొన్నారు. ఈ కోడ్‌ల ద్వారా అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన హక్కు, గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత వంటి అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని వివరించారు. ఇతర రెండు కోడ్‌లైన




ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడు 20, ఆకుపర్షనల్ సేఫ్టీ, హెల్త్, వర్కింగ్ కండిషన్స్ కోడ్ 2020లో కొన్ని సవరణలు అవసరమని పేర్కొన్నారు. ఈ విషయంపై కేంద్రప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతున్నప్పటికీ, మరింత లోతుగా చర్చించి వీలైనంత త్వరగా సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోణంలో కొన్ని కార్మికసంఘాలు జూలై 9 సమ్మెకు పిలుపు నిస్తున్నప్పటికీ, బిఎంఎస్ మాత్రం కార్మికుల హక్కుల పరిరక్షణే ప్రధానలక్ష్యంగా రాజకీయాలకతీతంగా వ్యవహరిస్తుందని చెప్పారు. అందుకే కార్మికులు బాధ్యతా యుతంగా వ్యవహరించి ఆ సమ్మెలో పాల్గొనరాదని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు. రాగం రాజేందర్ ఏరియా సెక్రటరీ, ఐలవేణి శ్రీనివాస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, భూంపల్లి రమేష్ జాయింట్ సెక్రటరీ, కట్కూరి సతీష్ జాయింట్ సెక్రెటరీ, శాంతం సంపత్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, గోళ్ళ మహేందర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కిరణ్ కుమార్, గోనె రామకృష్ణ ఆర్కే 5పిట్ సెక్రెటరీ, కుంట రాజు ఆర్కే 7 అసిస్టెంట్ సెక్రటరీ, కొమ్ము బాపు ఎస్అండ్‌పిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పుట్టిన బస్తి నుంచే మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణకు**

## కాగజ్‌నగర్‌లో సవాళ్లతో కూడిన బాధ్యతలు

**- ఎల్పుల రాజేందర్**




**కాగజ్నగర్ జూలై 5 సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ఎల్పుల రాజేందర్ తన జీవితంలో ప్రత్యేకమైన మైలురాయిని సాధించారు. పుట్టిన పల్లెలోనే మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడం కొద్ది మందికే లభించే అరుదైన అవకాశం. పట్టణంలోని పోచమ్మ బస్తిలో మున్నూరుకాపు కుటుంబంలో జన్మించిన రాజేందర్ తండ్రి ఎల్పుల సుభద్రరాజమల్లు ఎస్సీఎమ్ ఉద్యోగిగా, తల్లి గృహిణిగా పనిచేశారు. చిన్ననాటి నుంచి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ, దివ్యాంగతతో కూడా పోరాటం కొనసాగించిన ఆయన తనకంటూ గుర్తింపు సంపాదించారు. రాజేందర్ బాలభారతి పాఠశాలలో మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్ ను కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో పూర్తి చేశారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీలో డిగ్రీ విద్యను అభ్యసించారు. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో సుమారు 15,100 కుటుంబాలు, 80,000 జనాభాకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి కొనసాగుతోంది. దాదాపు 250 మంది ఉద్యోగులు పనిచేస్తున్న ఈ విభాగంలో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపులు, వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, పట్టణ సుందరీకరణ తదితర అంశాల పరిష్కారంపై దృష్టి సారిస్తున్నారు. తదుపరి మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావాల్సిన అవసరం ఉందని, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, పట్టణ వాసులు సమన్వయంతో ముందుకు వెళ్ళాలని ఆయన పేర్కొన్నారు. తన పుట్టిన భూమికి ప్రతిష్ట తీసుకురావడం, ఆ నేల రుణం తీర్చడం తన లక్ష్యమని రాజేందర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**జైపూర్ జూలై 5 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు శనివారం రోజున జైపూర్ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి కొత్త ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి జైపూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ జైపూర్ మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ గౌడ్ హౌసింగ్ ఏఈ కాంక్ష ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేదలను గుర్తించి వారికి ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి బిల్లులను పొందాలని తెలియజేశారు ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా నాణ్యతగా నిర్మించుకోవాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అర్హులైన అందరికీ అనేక రకాలైన పథకాలు అందుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఉదయ్ కుమార్, మంతెన లక్ష్మణ్ ,అంబల్ల సంపత్ రెడ్డి, రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, అంబల్ల రవి , కల్కి రమేష్ ,ఇరిగిరాల శ్రావణ్, కొమ్మిడి ప్రశాంత్ రెడ్డి, ఇరిగిరాల లింగయ్య ,అరిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతుల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నేరడిగొండ జూలై 5 సూర్య మేజర్ న్యూస్**

పోడు రైతుల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అటవీ అధికారులను హెచ్చరించారు. ఇచ్చోడ మండలంలోని



కేశవపట్నం బాబ్జిపేట్ రైతులను గత కొన్ని రోజుల నుండి అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. పోడు రైతులను ఇబ్బందులు పెడితే సహించబోమని అవసరమైతే రైతుల కోసం ఎంత తతికైనా తెగిస్తామని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అటవీ అధికారులను రైతులను ఇబ్బందులు పెట్టడం మానేసి వెనక్కి వెళ్లిపోవాలని మందలించారు. రైతులు తమ కోసం రోడ్డుపై కూర్చున్న ఎమ్మెల్యేపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట బి.ఆర్.ఎస్ నాయకులు రైతులు తదితరులు ఉన్నారు.

**విద్యార్థి సంఘం పేరుతో అక్రమాలకు**

## పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**లక్షెట్టిపేట, జూలై 5, సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని పి డి ఎస్ యు విద్యార్థి సంఘానికి సంబంధం లేని వ్యక్తి విద్యార్థి సంఘం పేరు చెబుతూ లక్షెట్టిపేట, జన్నారంలో ఉన్నటువంటి బాలికలు, బాలుర హాస్టల్లో సమయం కాని సమయంలో తిరుగుతూ అనేక సమస్యలను సృష్టిస్తున్నారని.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పిడిఎస్యు సంఘం పేరు చెప్పుకుంటూ అనేక



విద్యాసంస్థలని డబ్బులు కావాలని బెదిరిస్తున్నారు. పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా కమిటీ తరఫున పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని. అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, జిల్లా ఉపాధ్యక్షులు పి సికిందర్, జిల్లా నాయకులు కే. మనోహర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నేరడిగొండ జూలై 5 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తులం బంగారం దేవుడే ఎరుగు గాని కళ్యాణ్ లక్ష్మి వెంటనే లబ్ధిదారులకు అందేలా చూడాలని అన్నారు.



నియోజకవర్గంలోని 44 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, బొడ్డు గంగారెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, గొల్ల రాజు యాదవ్, సింగారపు స్వామి, మాజీ జెడ్పిటిసి పందిరి, డాక్టర్ జహీర్, మహిళలు ప్రజలు తదితరులు ఉన్నారు.

**మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన**

**- ఎఎస్పీ చిత్తరంజన్ ఐపిఎస్**


**రెబ్బెన, జులై 05, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో మహిళలకు టైలరింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే వసుధ స్వచ్ఛంధ సేవా సంస్థ లక్ష్యమని సేవా సంస్థ మెంబర్ ఉమా తెలిపారు.ఈ సందర్భంగా కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ చిత్తరంజన్ మాట్లాడుతూ మహిళల్లో ఆత్మ గౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో అచ్చేశ్వరరావు ( ఎ ఎస్పీ వరంగల్ జోన్ ఎన్విరాన్మెంట్), సొల్లు లక్ష్మీ,ఎస్ ఐ చంద్రశేఖర్, శిక్షణపొందనున్న మహిళలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛత - పచ్చదనం - ఆరోగ్యంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్

నిర్మల్,సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో శానిటేషన్, మిషన్ భగీరథ, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నివారణ వంటి కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరాలో ఆటంకం ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి గ్రామంలో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తడి-పొడి



చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించాలన్నారు. వనమహోత్సవంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఒక వ్యక్తి ఒక మొక్క అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సరఫరా, శానిటేషన్, మొక్కల నాటింపు కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తామన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ, మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రతివారం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, మొక్కల సంరక్షణకు గ్రామస్థాయిలో బాధ్యతలు అప్పగించాలన్నారు. పరిశుభ్రత, మంచి నీటి వినియోగం, పచ్చదనం పెంపుతో ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఆర్డీఓ నాగవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి 12 ర్యాంక్ విద్యార్థికి సన్మానం

### - ఎప్ సెట్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని సన్మానించిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి

తలమడుగు జూలై 4 సూర్య మేజర్ న్యూస్:

ఇటీవల వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో 12 వ ర్యాంకు సాధించిన తలమడుగు మండల కేంద్రానికి చెందిన నీలగిరి సాయిమిత్రని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ర్యాంకురావడం ఎంతో అభినందనీయమన్నారు ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు అన్ని రంగా లో రాణించాలని సూచించారు కార్యక్రమంలో స్థానిక నాయకులు సునీత రెడ్డి అంగన్వాడీ టీచర్లు మంజుల, రమణ, పద్మ ఆశ వర్కర్ లక్ష్మి సౌజన్య తదితరులు ఉన్నారు.

## నీటి గుంతలో పడి అక్క తమ్ముడు మృతి

మావల జులై 5,సూర్య మేజర్ న్యూస్

గ్రీన్ వ్యాలీ కాలనీలో ఉండే అక్క వినూత్న తమ్ముడు విధాత్ సైకిల్ పైన వెళ్తుండగా ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మరణించారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను వెలికి తీసి రిమ్స్ హాస్పిటల్ కి తరలించారు వారి మరణంతో తల్లి తండ్రులు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు

## జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

### - రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు బెల్లంపల్లి విద్యార్థి ఎంపిక

బెల్లంపల్లి, జూలై 05, సూర్య మేజర్ న్యూస్:

నేటి నుంచి వరంగల్ జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బెల్లంపల్లి పట్టణంలోని శ్రీచైతన్య హైస్కూల్ కు చెందిన విద్యార్థి ఉయ్యాల సాయి యశ్వంత్ ఎంపికయ్యారు. మంచిర్యాల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా అత్తుల టిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో అండర్ 14 విభాగంలో వంద మీటర్ల పరుగు పందెం (రన్నింగ్),లాంగ్,హైజంప్ లలో పాల్గొన్న యశ్వంత్ అత్యంత ప్రతిభ కనబరిచి ఈ మూడు విభాగాల్లో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ పొందాడు. జిల్లా తరుపున రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ నాగరాజు,ప్రిన్సిపల్ ఒద్ది రాజేందర్,పీ ఈ టీ రాంబాబు నాయక్‌లు రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

## మున్సిపల్ కమిషనర్ కు

### సమ్మె నోటీస్ ఇచ్చిన కాంట్రాక్ట్ కార్మికులు

బెల్లంపల్లి, జూలై 05, సూర్య మేజర్ న్యూస్:

ఈనెల 9వ తేదీన జరుగనున్న సార్వత్రిక సమ్మెలో తామంతా పాల్గొంటున్నట్లు బెల్లంపల్లి మున్సిపాలిటీ చెందిన పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు శనివారం మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం గౌరవ సలహాదారు నీరటి రాజన్న, తెలంగాణ మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ కారంగుల రామస్వామి,వైస్ ప్రెసిడెంట్ రాళ్ల బండి సురేష్ లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా మార్చి కార్మికుల హక్కులను కొల్లగొట్టిందన్నారు. కార్మిక చట్టాల పరిరక్షణకు ఈనెల 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రెగ్యులర్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, నాయకులు తోట రమేష్, సాగర్, కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై

## బెల్లంపల్లిలో బిజెపి నేతల ప్రచారం

బెల్లంపల్లి, జూలై 05, సూర్య మేజర్ న్యూస్:

కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై బీజేపీ నాయకులు బెల్లంపల్లిలో శనివారం రోజున ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఒడి రమేష్, బిజెపి టౌన్ ప్రెసిడెంట్ దార కళ్యాణి, సీనియర్ నాయకుడు రాచర్ల సంతోష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశ ప్రధాన మంత్రిప్రధాని నరేంద్ర మోదీ పాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు బజార్ ఏరియాలో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అనుబంధ సంఘాల నాయకులు శనిగారపు శ్రవణ్, రాచర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా

### చూడాలి -అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్

వాంకిడి జూలై 5,సూర్య మేజర్ న్యూస్

యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు యూరియా త్వరగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరో రెండు కౌంటర్లను అదనంగా ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను సూచించారు. రేషన్ కార్డుల మంజూరులో జాప్యం జరగకుండా పెండింగ్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఏడిఏ జాడి మిలింద్ కుమార్, తహశీల్దార్ డి.కవిత, మండల వ్యవసాయ అధికారి గోపికాంత్ డిటి రాంలాల్, తదితరులు ఉన్నారు.

## బాసర ఐఐఐటీ లో సీట్ సాధించిన మండల విద్యార్థిని

కాసిపేట, జూలై 5, సూర్య మేజర్ న్యూస్ :

కాసిపేట మండలంలోని దేవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి మహిమ బాసర ఐఐఐటీ లో సీట్ సాధించినట్లు హెచ్ఎం రాథోడ్ రమేశ్ తెలిపారు. పదో తరగతిలో అధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచిన మహిమ ఐఐఐటీ బాసరలో తన ప్రతిభ చూపి సీట్ సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు సీట్ సాధించిన విద్యార్థిని మహిమను హెచ్ఎం రాథోడ్ రమేశ్, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

### నిర్మల్ జిల్లా డిసీసీ అధ్యక్షుడిని పరామర్శించిన

# ఖానాపూర్ ఎమ్మెల్యే

ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :

హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శనివారం రోజున పరామర్శించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావుతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నిర్మల్ జిల్లా ఇంచార్జి రాం భూపాల్ గౌడ్, జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మెత విశ్వనాథ్ రావు,తదితరులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన

### మాజీ ఎంపీ సోయం బాపూరావు

ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మాజీ ఎంపీ సోయం బాపూరావు హైదరాబాద్ లోని మంత్రి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజవర్గానికి అదనంగా 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చెయ్యాలని మంత్రి ని మాజీ ఎంపీ సోయం బాపూరావు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించనట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సోయం బాపూరావు కుమారుడు సోయం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను

### ఘనంగా జరుపుకోవాలి

### - జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్

జన్నారం, జూలై 05, సూర్య మేజర్ న్యూస్ :

ఈనెల 7న 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని ఆ సంఘం జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ కోరారు. శనివారం జన్నారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేయాలన్నారు. ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ జెండా కార్యక్రమాలను మంచిర్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండకూరి ప్రభుదాస్, మండల ప్రధాన కార్యదర్శి జంగం రవి, దుమాల్ల రమేష్, దుమాల్ల ఎల్లయ్య, ముల్కల రమేష్, దుమాల్ల ప్రవీణ్, మామిడిపల్లి రాహుల్, ఈర్ల గంగన్న, సీపెల్లి రాజన్న, ముడుగు శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

## ఈ నెల 12వ తేదీన చెట్ల తొలగింపుకు వేలం పాట

### - రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్

మంచిర్యాల,జూలై 5, సూర్య మేజర్ న్యూస్ :

హైదరాబాద్ - కరీంనగర్ - చాందా రోడ్డు 251/9 నుండి 255/7 కి. మీ. (మంచిర్యాల ఐ. బి. నుండి శ్రీనివాస గార్డెన్) వరకు రోడ్డు వెడల్పులో భాగంగా ఇరువైపులా గల 63 చెట్లను తొలగించేందుకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రెండవ అంతస్తులోని రూమ్ నం.26లోని రహదారులు భవనాల శాఖ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

## సార్వత్రిక సమ్మెలో హమాలీ కార్మికులు పాల్గొనాలి

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు.

బెల్లంపల్లి, జులై 05, సూర్య మేజర్ న్యూస్:

ఈనెల 9 న జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాకు చెందిన హమాలీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పిలుపు నిచ్చారు. శనివారం బెల్లంపల్లి పట్టణం లోని సివిల్ సప్లయి హమాలి కార్మికులను కలిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికుల సమ్మెతో తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ టౌన్ సెక్రెటరీ ఆడెపు రాజమౌళి,నాయకులు కొంకుల రాజేష్, విజ్జగిరి చంద్రశేఖర్, రమేష్, నరేష్, రవి, మొగిలి, శ్రీనివాస్, సతీష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఎస్ ఐ విజయకుమార్ సహాయం

**భీమినీ,జూలై 5,సూర్య మేజర్ న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ బెల్లంపల్లి సబ్ డివిజన్ భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంలోని నిరుపేదలకు శని



వారం భీమిని ఎస్ ఐ పి ఎం విజయ్ కుమార్ పోలీసుసిబ్బంది నిత్యావసర సరకులను అందచేసి నట్లు ప్రకటనలో తెలిపారు,ఇంకా . పెద్దపేట గ్రామంలో రోజు కూలీ చేస్తేనే జీవనం సాగే స్థితి లో ఉండగా .. వర్షాకాల కారణంగా ఎటు పనికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్న నిరుపేద ముసలి వారికి బియ్యం మరియు ఒక నెలకి సరిపడా నిత్యావసర సరకులను అందచేయడం జరిగినదని తేయిపారు, ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంధి మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## పురుగుల మందు త్రాగి మహిళ మృతి

**సోన్, జులై 5 సూర్య మేజర్ న్యూస్:**



పురుగుల మందు త్రాగి మహిళ మృతి చెందినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మృతురాలు సల్ల భోజవ్వ ( 54 ) అనే మహిళ మనస్థాపన చెంది పురుగుల మందు తాగి మరణించిందని, మృతురాలికి ఒకే ఒక కుమారుడు ఉన్నాడని, మృతురాలి కోడలు గత పది సంవత్సరాల నుంచి కూడా చిన్న చిన్న విషయాలకే గొడవ పడుతున్నారని తన కోడలు తన కొడుకుతో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయిందని, తరచూ మనస్తాపం చెందే భోజవ్వ శుక్రవారం రోజున సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగిందని,తర్వాత ఇంటికి వచ్చిన కొడుకు చూసి తల్లిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి మృతి చెందిందని మృతురాలి కొడుకు సల్ల నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తోటి కార్మికుని ఘనంగా నివాళి

**రామకృష్ణాపూర్, జులై 05, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికునిగా పనిచేస్తున్న గొల్లపల్లి శ్రీనాథ్ (26) అనారోగ్యంతో



శుక్రవారం మృతి చెందిన సందర్భంగా శనివారం ఉదయం సివిల్ కార్యాలయంలో డివైఎస్ఈ శ్రీధర్ ఆధ్వర్యంలో సివిల్ అధికారులు, సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. శ్రీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా సివిల్ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటూ తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## సమ్మెకు కార్మిక వర్గం దూరంగా ఉండి లక్ష్యసాధనకు సహకరించండి

**- ఏరియా జిఎం జి దేవేందర్**

**మందమర్రి, జూలై 5, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ కార్మిక సంఘాలు జులై 9న తలపెట్టిన ఒకరోజు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సింగరేణి కార్మిక వర్గం దూరంగా ఉండి యధా విధిగా విధులకు హాజరై లక్ష్య సాధనకు కృషి చెయ్యాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ విజ్ఞప్తి చేశారు. జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిఎం మాట్లాడుతూ సమ్మెల సంస్కృతిని మరచి అభివృద్ధి పదంలో సాగుతున్న సింగరేణిలో మళ్లీ సమ్మెకు పిలుపునివ్వడం దురదృష్టకరమని అన్నారు. సమ్మె డిమాండ్లు సింగరేణి పరిధిలో లేవని సంస్థ పరిష్కరించే అంశాలు కావని ప్రతి ఉద్యోగి విధులకు హాజరై లక్ష్యసాధనలో సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్మిక సంఘాలు జూలై 9న పిలుపునిచ్చిన సమ్మె డిమాండ్లలో సింగరేణి కార్మికులకు సంబంధించిన అంశాలు లేవని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చలద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని ప్రశ్నిస్తూ కార్మికులు ఒకసారి ఆలోచించాలని ఆయన కోరారు. ఇప్పటికే వివిధ



కారణాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించి న బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో వెనుకబడి ఉన్నామని, జులై, ఆగష్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందని, లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే బొగ్గు ఉత్పత్తి సంస్థకు ఎంతో తోడ్పాటు నందిస్తుందన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ ఆయన స్పష్టం చేశారు.

### ఒక్కరోజు సమ్మెతో సంస్థకు 76 కోట్ల నష్టం

ఒక్క రోజు సమ్మెతో సింగరేణి సంస్థకు సుమారు రూ.76 కోట్లు నష్టం వాటిల్లనుండ గా, కార్మికులు వేతనాల రూపం లో సుమారు రూ.13.07 కోట్లు కోల్పోతారని అంతే కాకుండా 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నష్టం వాటిల్లనుందని ఆయన వివరించారు. ఒక్కరోజు సమ్మె కారణంగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడంతో సింగరేణి సంస్థకు ఆర్థిక నష్టం, వేతనాల నష్టం, బొగ్గు ఉత్పత్తిపై ఆధారపడిన పరిశ్రమలు వివిధ రంగాలపై ప్రభావం పడుతుందని దీంతో విశ్వసనీయత దెబ్బతింటుందని అలాగే దీర్ఘకాలికంగా సంస్థకు నష్టం కలిగిస్తుందని స్పష్టం చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని సంబంధం లేని అంశాలతో జూలై 9న తలపెట్టిన సమ్మెకు కార్మికులు దూరంగా ఉండి, యధావిధిగా విధులు నిర్వహించాల్సిందిగా జిఎం విజ్ఞప్తి చేశారు.

## భూ దందాలు, సెటిల్మెంట్లకు పాల్పడితే కఠిన చర్యలు

**రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో మెలగాలి**

**- బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**



**మందమర్రి, జూలై 9, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని వీడనాడి సత్ప్రవర్తనతో మెలగకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లో శనివారం రౌడీషీటర్లకు నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఆయన మాట్లాడుతూ భూ దందాలు, సెటిల్మెంట్లు, అలజడులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టి అనుమానం వస్తే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్ల మూలంగా వారి కుటుంబ సభ్యులు, పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో డాక్టర్ల పిల్లలు డాక్టర్లు, పోలీసుల పిల్లలు పోలీసులు అవుతున్నారనీ, రౌడీ షీటర్ల పిల్లలు మిమ్మల్ని అనుసరిస్తే వారు నేరస్తులుగా మారే ప్రమాదం ఉందనీ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నేర ప్రవృత్తిని వీడి సమాజ హితానికి కృషి చేయా లని సూచించారు. నేర ప్రవృత్తిని వీడి, సత్ప్రవర్తనతో జీవించే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. పాత కక్షలకు స్వస్థి చెప్పి సంపూర్ణమైన మార్పు వస్తే, ఉన్నతాధికారుల సూచనల మేరకు రౌడీ షీట్ లను తొలగించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని, ఇకకైనా కొత్త జీవితానికి నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పుష్కరాల వరకు బాసర ఆలయ పునర్నిర్మాణం చేపట్టాల్సిందే లేనిపక్షంలో ఆందోళన బాట

**- త్వరలో 30 పడకల ఆసుపత్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభం**

**- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**నిర్మల్ ప్రతినిధి జులై 5, సూర్య మేజర్ న్యూస్**

గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాలు ఆసరా ఆలయ అభివృద్ధి విషయంలో చిన్నచూపు చూస్తున్నాయని, 42 కోట్ల రూపాయల నిధులు తక్షణమే విడుదల చేయాలని, ఆలయ పునర్నిర్మాణం చేపట్టే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలయ పునర్నిర్మాణం చేపట్టకపోతే వచ్చే దసరా దీపావళి రోజుల్లో నిరాహార దీక్షకు పూనుకుంటానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 2027 జూన్ లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని కోట్లాది భక్తులు వస్తున్నందున ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వెనక్కి మళ్ళీన నలభై రెండు కోట్లు నిధులను తక్షణమే ఇవ్వాలన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల బాసర అభివృద్ధికి నోచుకోలేదని, అడెల్లిలో 50 కోట్లతో ఆలయ నిర్మాణం పూర్తయిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో








ఉంచుకొని బాసర లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్లు, కాలువలు మరమ్మతులు చేపట్టడంతో గతం కంటే భిన్నంగా 1600 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు త్వరలో కోటి 12 లక్షల రూపాయల నిధులు మంజూరు కానున్నాయని, టెండర్లు వేసి పనులు చేపడతామని చెప్పారు. ఈ విషయంలో ఉత్తంకుమార్ పలుమార్లు కలవడం జరిగిందన్నారు. నాలుగు కోట్ల రూపాయలతో అమ్మవారి క్షేత్రంలో పై పడకల ఆసుపత్రిని కడతామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో బాసర రైల్వే స్టేషన్ ను ఆధునికరించామని వచ్చే సంవత్సరం వరకు డబుల్ లైన్ పూర్తి చేస్తామన్నారు. వందేమాతరం ఎక్స్ప్రెస్ బాసర నుండి వెళ్లే విధంగా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు చెప్పారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించి తీరుతామన్నారు. త్వరలో బాసరకు 100 గదుల ఆధునీకరణ పూర్తయిన సందర్భంగా శాఖ మంత్రి కొండా సురేఖ రానున్నారని, ఆలయానికి సంబంధించిన పలు సమస్యలను చెబుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలను
# ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి

**సారంగాపూర్,జులై 5 ,సూర్య మేజర్ న్యూస్:** గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల,వేతనాలను తక్షణమే చెల్లించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల,సంఘం జిల్లా అధ్యక్షులు సాయిందర్ కోరారు.గత నాలుగు నెలల నుండి వేతనాల అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని,ఇంట్లో ఖర్చులు,పిల్లల స్కూల్ ఫీజులు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తమతో పాటు ఏపీవోలు మరియు టీఎలకు,ఈసీలకు,కంప్యూటర్ ఆపరేటర్లకు,కూడా నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని ప్రభుత్వం తమ గోడును అర్థం చేసుకొని వేతనాలను త్వరితగతిన విడుదల చేయాలని ఆయన కోరారు.

## కార్మిక చట్టాలను మారిస్తే సహించేది లేదు
## కార్మిక హక్కుల పరిరక్షణకై ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మె
# కార్మిక సంఘాల జేఏసీ నాయకులు

**మందమర్రి, జూలై 5, సూర్య మేజర్ న్యూస్**

కార్మిక చట్టాలను మారిస్తే సహించేది లేదని, కార్మికుల ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడాన్ని నిరసిస్తూ ఈ నెల 9న చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఏరియాలోని కెకె 5 గనిపై శనివారం నిర్వహించిన ద్వార సమావేశంలో కార్మికులను ఉద్దేశించి కార్మిక సంఘాల జేఏసీ



నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని కార్మిక హక్కులను కాపాడుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను పెట్టుబడిదారులకు అమ్మకానికి పెట్టి కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ ల విధానాన్ని రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను యధాతదంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేసి 4 కోడులుగా విభజించి కార్మిక చట్టాలు, కార్మిక సంఘాలు, వేతన కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిస లుగా మార్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బ్రిటిష్ కాలం నాటి చట్టాలను అనేక పోరాటాల ద్వారా రద్దు చేసుకొని, 44 కార్మిక చట్టాలను సాధించు కోవడం జరిగిందని, 44 కార్మిక చట్టాల పరిరక్షణకు ఈనెల 9 న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత, ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు, అన్ని విభాగాల సింగరేణి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ రామ్ శెట్టి నరేందర్, సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ నాగరాజ గోపాల్, టీబీజీకేస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికెల సంపత్, ఏఐటీయూసీ నాయకులు బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, పిట్ సెక్రటరీ గాండ్ల సంపత్, ఐఎన్టియుసి ఏరియా నాయకులు మిట్ట సూర్యనారాయణ, పిట్ సెక్రటరీ భీమరావు సదయ్య, సిఐటియు నాయకులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్, ఆదర్స్, టీబీజీకేఎస్ నాయకులు ఎ వీరారెడ్డి, పోల్ సంపత్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అధిక మోతాదులో వాడవద్దు
## - జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్

**సోన్, జూలై 5 సూర్య మేజర్ న్యూస్:** పంటలలో అధిక యూరియా వాడరాదని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ అన్నారు. మండలంలోని న్యూ వెల్మల్ గ్రామం లో శనివారం రైతులకు యూరియా వాడకం పై అవగాహన కల్పించారు. రైతులు నానో యూరియా,నానో డి ఏ పి వాడటం మంచిదని తెలిపారు. రైతులు భూసారా పరీక్షలు చేసుకుని తగిన మోతాదులో యూరియాని వాడాలని సూచించారు. అలాగే రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజమల్లు, ఏవో వినోద్ కుమార్, ఏ ఈ ఓ ఉమా, పంచాయతీ సెక్రెటరీ భూపాల్, నాయకులు గంగన్న, రైతులు పాల్గొన్నారు.

# మహిళలకు బ్యాంకు రుణాలపై అవగాహన కలిగి ఉండాలి

**నస్పూర్, జులై 5, సూర్య మేజర్ న్యూస్:** మహిళలకు బ్యాంకు రుణాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మంచిర్యాల రీజినల్ మేనేజర్ దాముక ప్రభుదాస్ అన్నారు. తెలంగాణ



గ్రామీణ బ్యాంకు, సీతారాం పల్లి శాఖ, సింగపూర్ శాఖ, కలిసి శనివారం నస్పూర్ మెప్మా కార్యాలయం లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ యొక్క సీతారాంపల్లి, సింగపూర్ శాఖల పరిధిలో మహిళా సంఘాలు బాగా పనిచేస్తున్నాయని,రెండు శాఖల పరిధిలో ఇప్పటివరకు 48 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందజేయడం జరిగింది అని తెలిపారు. "మహిళా సంఘాలు వారి వారి సంఘాల పుస్తకాల నిర్వహణ, అంతర్గత రుణ చెల్లింపుల పనితీరు, బ్యాంకు రుణాల సక్రమ చెల్లింపుల ఆధారంగా ఆయా గ్రూపులకు మరిన్ని సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. రెండు శాఖల పరిధిలోని సంఘాలకు అర్హతను బట్టి 20 లక్షల రూపాయల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందని, సక్రమంగా చెల్లించే గ్రూపులలోని సభ్యులు ఇతర వృత్తులు చేసుకునేందుకు గాను మహిళా ముద్ర యోజన కింద తలా 50 వేల రూపాయల వరకు అదనపు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు తమ తమ నెలవారి మీటింగులను సక్రమంగా నిర్వహించుకోవాలని అంతర్గత పొదుపులను, రుణకిస్తులను ప్రతినెలా సమయానుసారం సక్రమంగా చెల్లించాలని తెలియజేశారు. బ్యాంకు రుణాలు తీసుకోవడంతో పాటు సామాజిక భద్రతా పథకాలైన ప్రతి సంవత్సరం 20 రూపాయలు కట్టడం ద్వారా లభించే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరి 2 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని, ప్రతి సంవత్సరం 436 రూపాయలు కట్టి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాపథకం ద్వారా సాధారణ మరణానికి 2 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం పొందవచ్చునని, అలాగే 18 నుండి 40 సంవత్సరాల లోపు వయసు గల మహిళలు గాని పురుషులు గాని అటల్ పెన్షన్ యోజన పథకంలో చేరి ప్రతినెల లేదా మూడు నెలలకు ఒకసారి లేదా ఆరు నెలలకు ఒకసారి తగినంత ప్రీమియం 60 సంవత్సరముల వరకు చెల్లించడం ద్వారా, 60 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రతి నెల 1000 నుండి 5000 వరకు పెన్షన్ సౌకర్యం భార్యాభర్తలిరువురు తమ జీవితకాలమంతా పొందవచ్చునని తెలిపారు. తాము చేసుకున్న పొదుపుల నుండి బ్యాంకులో ప్రతినెల రికరింగ్ డిపాజిట్ పథకాలలో చేరి చిన్న మొత్తాలు 500 నుండి మొదలుకొని 10000, 20000 ఇంకా ఎక్కువ కూడా కట్టుకోవడం ద్వారా నిర్ణీత సమయానికి పెద్ద మొత్తం జమ అయి ఆర్థిక



సుస్థిరత చేకూరి భవిష్యత్తు అవసరాలకు పనికి వస్తుందని తెలిపారు. తమ బ్యాంకు శాఖల ద్వారా అతి తక్కువ ప్రీమియంతో హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకొని సమయానికి లబ్ధి పొందిన ఖాతాదారులు కూడా చాలామంది ఉన్నారని తెలిపారు. బ్యాంకు ఖాతాదారు లందరూ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలలో చేరడం ద్వారా భవిష్యత్తులో సంభవించే ఆరోగ్య ఇబ్బందుల నుండి రక్షణ పొందడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడిన నాడే కుటుంబము, సమాజము సుభిక్షంగా ఉంటాయని తద్వారా దేశ ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీతారాంపల్లి శాఖ మేనేజర్ నరసింహస్వామి, సింగపూర్ శాఖ మేనేజర్ రాము, ఫీల్డ్ ఆఫీసర్లు రవి, దేవిద్ మెప్మా యొక్క టీఎంసీ నాగరాజు, మహిళా సంఘాల ప్రతినిధులైన ఆర్పీలు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి
# కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం - ఏ ఐ టి యు సి

**శ్రీరాంపూర్ జులై 05 సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రోజున శ్రీరాంపూర్ ఉపరితల గని లోని ఓబి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ ఏ ఐ టి యు సి ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక



విధానాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర పూర్వం నుండి కార్మికులు అనేక పోరాటాలు ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి అమలుపరచుటకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. దానికి వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు, యూనియన్లు, ఫెడరేషన్లు కలిసి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9 వ తేదీన దేశవ్యాప్తంగా ఒక్కరోజు సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని సమ్మె విజయవంతం కొరకు కృషి చేయాలి అన్నారు. 4 లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్మికులను పని యంత్రాలుగా మారుస్తారన్నారు. 8 గంటల పని దినాలకు బదులు 12 గంటలు పని దినాలు అమలు చేయుటకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే సమ్మెలో కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కాతరాజు ప్రభాకర్, భోగ మనోజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సరైన అనుమతులు లేని ఆర్ఎంపి, పిఎంపి
# క్లినిక్‌లపై చర్యలు తీసుకోవాలి
## - సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**రామకృష్ణాపూర్, జులై 05, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణపూర్ సిపిఐ పార్టీ కార్యాలయం నిర్వహించిన ప్రెస్ మీట్ లో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సీపీఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ లు మాట్లాడుతూ.. పట్టణం లోని ఆర్ ఎంపీ డాక్టర్ లు హద్దు అదుపు లేకుండా స్వంతగా పరీక్షలు నిర్వహిస్తూ ఇష్టారీతిన వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు దీనికి తోడు జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన వారు ఇష్టారీతిన వైద్యం చేస్తూ వారికి నచ్చినా పద్దతిలో వారు వారు లేకుంటే వారి వద్ద వున్న అటెండర్స్ కూడా వైద్యం చేస్తున్నారు అన్నారు నిన్న అనగా శుక్రవారం రోజు గొల్లపల్లి శ్రీనాథ చారి అనే రామకృష్ణాపూర్ కాకతీయ కాలనీకి చెందిన వ్యక్తి భగత్ సింగ్ నగర్ కు చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత కొద్ది సేపటికి మరణించటం జరిగినది అని కుటుంబ సభ్యులు రామకృష్ణాపూర్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది అయిన అతని మీద పిర్యాదు చేసిన ఎలాంటి కేసు నమోదు కాలేదు అని తెలిసింది పోలీసులు వారు ఇప్పటికైన కేసు నమోదు చేసి అనుమతులు లేని ఆర్.ఎం.పి %d% పి.ఎం.పి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అని కోరారు దీని మీద తెలంగాణ మెడికల్ అధికారులకు పిర్యాదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, మిట్ట పెల్లి ఫౌల్ ,మామిడి గోపి ,సీపీఐ నాయకులు పోలవేని చందర్, ఎగుడ మొండి తదితరులు పాల్గొన్నారు

